# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 234 VEKUVA SAMAYAM TELUGU DAILY తేది: మంగళవారం 29 సెప్టెంబర్ 2026

* Mahabubnagar * Hyderabad * Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు





**మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రోడ్డు విస్తరణ ప్రాజెక్టు కోసం షాహి మసీదులో కొంత భాగాన్ని కూల్చివేయాలని ఉజ్జయిని మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. కార్పొరేషన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఒక వర్గానికి చెందిన వ్యక్తులు నిరసన ప్రదర్శన చేపట్టారు.**

**సమయం ప్రతినిధి :** ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు మసీదు ప్రాంతంలో బందోబస్తు నిర్వహించారు. ఆందోళనకారుల్లో కొంతమంది పోలీసులపై రాళ్లు విసిరారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించాలని పోలీసులు విజ్ఞప్తి చేసినా ప్రదర్శనకారులు వినలేదు. పరిస్థితి చేజారిపోయే ప్రమాదం కనిపించడంతో పోలీసులతో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కూడా రంగంలోకి దిగాయి. రాళ్లు విసురుతున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. కొన్ని గంటల తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. కాగా.. రోడ్డు విస్తరణ పనుల కోసం షాహి మసీదులోని కొంత భాగంతో పాటు ఇతర 272 నిర్మాణాలను కూడా కూల్చివేయనున్నారు. ఖజుర్ వలీ మసీదు నుంచి గణేశ్ చౌక్ వరకు 730 మీటర్ల పొడవునా రోడ్డు వేయనున్నారు. వచ్చే సింహస్థ కుంభమేళా కోసం రూ.9.8 కోట్ల ఖర్చుతో ఈ రోడ్డు వేయనున్నారు. కాగా.. ఈ ప్రాజెక్టు కోసం షాహి మసీదులో కొంత భాగాన్ని కూల్చివేయాలన్న ఉజ్జయిని మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు దాఖలు చేసిన పిటిషన్‌ను మధ్యప్రదేశ్ హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది.

**ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తను ఢిల్లీ మంత్రి పర్వేశ్ శర్మ చెంపదెబ్బ కొట్టడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల మధ్య ప్రశ్నిస్తే, చెంపదెబ్బ కొడుతున్నారని, పేపర్ లీకుల గురించి మాట్లాడితే లాఠీచార్జి చేయిస్తున్నారని బీజేపీ ప్రభుత్వాలపై ఎక్స్‌లో ఆయన మండిపడ్డారు.**




**సమయం ప్రతినిధి :** పార్లమెంట్‌లో ప్రశ్నిస్తే మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ స్విచ్చాఫ్ చేస్తారని విమర్శించారు. 'ఇటీవలే ఢిల్లీలో ఓ ఆప్ కార్యకర్తను మంత్రి పర్వేశ్ వర్మ చెంపదెబ్బ కొట్టడాన్ని దేశమంతా చూసింది. మంత్రి కార్యాలయం ముందే రోడ్డును తవ్వారు. అదేంటని ఆ కార్యకర్త అడుగుతున్నారు. ఆ సమయంలో ఆయన చేతిలో కెమెరా ఉంది. అంతే.. మంత్రి పర్వేశ్ ఆయనపై చేయిచేసుకున్నారు. ఆయన చెంపపై కొట్టారు. ఓటు చోరీ కారణంగా ఎన్నికల్లో ఓడిపోతామనే భయం అలాంటి వారికి లేదు. అందుకే వారు ఇష్టమొచ్చినట్లు, అహంకారపూరితంగా ప్రవర్తిస్తున్నారు. ప్రజల ఓట్లు పొందకుండానే అధికారంలోకి వచ్చిన వారు ప్రజలను పట్టించుకోరు' అని రాహుల్ ట్వీట్ చేశారు.



## ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం..
## సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 28, సమయం ప్రతినిధి:** జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసియా క్రీడాల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.

## అసెంబ్లీకి వెళ్లిన దానికంటే
# జైలుకే ఎక్కువసార్లు వెళ్లా: సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ అసెంబ్లీకి వెళ్లిన దాని కంటే తాను ఎక్కువగా జైలుకే వెళ్లానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అనేకసార్లు జైలుకు పంపారని పేర్కొన్నారు. 2014 తర్వాత తెలంగాణలో కేసీఆర్ వర్సెస్ రేవంత్‌గా మారిందని ఆయన చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన 'ది కాన్‌క్లేవ్ 2026' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28, సమయం ప్రతినిధి:** ఈ సందర్భంగా 'ఇండియాస్ నెక్ట్స్ చాప్టర్' అంశంపై మాట్లాడిన ఆయన.. తెలంగాణ రాజకీయాలు, విద్య, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, డీలిమిటేషన్, ఎన్నికల ప్రక్రియల గురించి చర్చించారు. అలాగే తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంపైనా పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**విద్య వల్లే అంబేద్కర్ రాజ్యాంగం రచించారు :** ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. విద్యార్థులకు ప్రస్తుతం నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాల్సిన అవసరం ఉంది. చదువు వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారు. చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి, అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యం. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు, ఆ తర్వాత స్కిల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.

**తెలంగాణలో బీజేపీకి ప్రాధాన్యం లేదు...**

తెలంగాణలో విద్యార్థి సంఘాల ప్రభావం తక్కువ. రాష్ట్రంలో లెఫ్ట్, రైట్ విద్యార్థి సంఘాలు మాత్రమే ఉన్నాయి. ఎన్ఎస్‌యూఐ ప్రభావం పెద్దగా లేదు. ఉత్తరాది, దక్షిణాదిలో రాజకీయాల శైలి భిన్నం. ఏబీవీపీలో గెలిచిన విద్యార్థి నేతలు ఆ తర్వాత.. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్నారు. ఇక్కడ యూనివర్సిటీ, గ్రామ రాజకీయాలు వేర్వేరు. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. విద్యార్థి రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే.. రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభావం ఉంటుంది.

**అందుకే కాంగ్రెస్‌లో చేరా...**

2006లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి జడ్పీటీసీగా గెలిచా. 2007లో స్వతంత్ర ఎమ్మెల్సీగా విజయం సాధించా. రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించా. అప్పట్లో తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ రెండు పార్టీలే ఉండేవి. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షమే మేలని టీడీపీలో చేరా. టీడీపీ నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలిచా. 2017లో కాంగ్రెస్‌లో చేరా. 2019లో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించా. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ ప్రాధాన్యం తగ్గింది. ఏపీలో టీడీపీ నాయకత్వం ఉండటంతో తెలంగాణలో పార్టీ బలహీనపడింది. ప్రజల సూచనతో కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా. రాహుల్ గాంధీని తొలిసారి కలిసినప్పుడు 15 నిమిషాలు మాట్లాడా. ఆ రోజే రాహుల్ గాంధీని నాయకుడిగా నిర్ణయించుకున్నా.

# కలెక్టర్లు అధికారుల పనితీరుపై ఘాటుగా స్పందించిన ప్రభుత్వ విప్ యెన్నం





- అభివృద్ధి పనుల నిర్వాసితులకు తక్షణ పరిహారం చెల్లించాలి
- రాజీవ్ గృహకల్ప స్థానంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మించాలి
- అడవి వెంకటాపూర్‌లో 600 ఎకరాలపై జాయింట్ సర్వే చేపట్టాలి
- వనపర్తి సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్

**వనపర్తి :** కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారుల పనితీరుపై ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఘాటుగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కలెక్టర్ల మరియు అధికారుల తీరును ఎండగట్టారు. కలెక్టర్ నుంచి క్లర్క్ వరకు అధికారులు అందరూ ప్రజలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలని, కలెక్టర్ పూర్తిగా పర్యవేక్షణ చేయాలన్నారు. అభివృద్ధికి సంబంధించిన నిధులు మంజూరు చేయించడం, తీసుకురావడం మాత్రమే ఎమ్మెల్యేలుగా మా బాధ్యత అని వాటి అమలు పర్యవేక్షణ పూర్తి బాధ్యత కలెక్టర్ అధికారులే తీసుకొని చేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రతి నెలా స్థానిక ఎమ్మెల్యేలతో విధిగా సమావేశాలు నిర్వహించాలని యెన్నం డిమాండ్ చేశారు. రోడ్లు, రైల్వే బ్రిడ్జిల నిర్మాణాల కోసం తమ విలువైన భూములను త్యాగం చేసిన రైతులకు, బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ పరిహార చెల్లింపుల పురోగతిపై రెవెన్యూ శాఖ మంత్రి ప్రతి మూడు నెలలకోసారి ప్రత్యేక రివ్యూ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామంలో సుమారు 600 ఎకరాల భూ సమస్య దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉందని యెన్నం తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించి ఈ సమస్యను వెంటనే కొలిక్కి తేవాలని డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతాల్లో చిన్న చిన్న సాంకేతిక కారణాలు చూపుతూ రోడ్ల నిర్మాణాలకు అడ్డంకులు సృష్టించడం వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించవద్దని అటవీ అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన రాజీవ్ గృహకల్ప సముదాయాల స్థానంలో హైదరాబాద్ తరహాలోనే నియోజకవర్గ కేంద్రంలో పేదల కోసం ఆధునిక డబుల్ బెడ్‌రూమ్ (2దీఎఖ) సౌకర్యాలతో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మించి రాజీవ్ గృహ కల్పలో నివాసం ఉంటున్న వారికి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఎలాంటి ఇసుక కొరత లేకుండా పకడ్బందీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రతి నియోజకవర్గంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఊ×) ఆధారిత స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నెలకొల్పాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కొరత లేకుండా ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రులను కోరారు.




**సమయం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పింఛనుదారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అక్టోబర్ 1న ఉదయం 6:30 గంటల నుంచే ఇంటింటికీ పింఛన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 61.80 లక్షల మంది పింఛనుదారులకు రూ.2,692.34 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. పింఛన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందించనున్నారు. పింఛన్ల పంపిణీ కోసం రూ.2,692.28 కోట్లను పంచాయతీ, వార్డు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గజపతినగరం మండలంలోని చీపూరా లబ్ధిదారులకు సంబంధించిన రూ.6 లక్షలను కూడా డీబీటీ ద్వారా వారి ఖాతాల్లో జమ చేశారు. ఇటీవల బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా పింఛన్ల పంపిణీపై సందేహాలు నెలకొన్నప్పటికీ.. సమ్మె విరమించడంతో పంపిణీ ప్రక్రియ యథావిధిగా కొనసాగనుంది. సెప్టెంబర్ 30న స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది బ్యాంకుల నుంచి 100 శాతం నగదును విత్‌డ్రా చేసుకునేలా చర్యలు చేపట్టారు. దీంతో అక్టోబర్ 1 ఉదయం నుంచే లబ్ధిదారులకు నగదు అందించనున్నారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పీడీలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు సంబంధిత బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లు సకాలంలో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## మనువు... రాజకీయ బలిపశువు

‘రాజకీయాల్లో నినాదాలే ఉంటాయి, విధానాలు ఉండవు’ అని ఎస్.జైపాల్‌రెడ్డి ఒక సందర్భంలో అన్నారు. పైగా, ఆ మాట తనది కాదని తన రాజకీయ గురువు నీలం సంజీవరెడ్డి తమిళనాడులోని ఆవడిలో 1955లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో పాల్గొన్న తెలుగు ప్రతినిధులతో చెప్పినది అని వివరించారు. నాడు సంజీవరెడ్డి అన్న మాట నిజమేనని అన్ని పార్టీలూ నేటివరకూ నిరూపిస్తూనే ఉన్నాయి. నినాదానికి పెద్దపీట వేసే రాజకీయంలో భాగమే నేడు రాజకీయ ప్రసంగాలలో వినిపిస్తున్న మనువు, మనుస్మృతి, మనువాదం, మనువాదులు అనే పదాలు. 1990లలో కాన్షీరామ్ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రారంభించినప్పుడు ఎంచుకున్న ‘మనువాదులు’ అనే పదం ఆ పార్టీని మాయవతి నాయకత్వంలో యూపీలో అధికారంలోకి వచ్చేలా చేసింది. అది నినాదమే కానీ విధానపరంగా ఏమీ మార్పు తీసుకురానిదని అర్థమైన తర్వాత బీఎస్పీకి దూరంగా జరిగారు యూపీ ఓటర్లు. ఇప్పుడు యూపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మనువు, మనుస్మృతి పదాలను కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అందిపుచ్చుకున్నారు. మనువు, ఆయన రాసిన స్మృతి వల్ల హిందూ మహిళలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, మహిళా సాధికారత కోసం మనువాదాన్ని అంతం చేయాలని రాహుల్ పిలుపు ఇస్తున్నారు. రాహుల్ సహా మనువాదం అనే దానిని రాజకీయ ఆయుధంగా వాడుకుంటున్న ఏ నాయకుడు కూడా మనువు ఏ కాలం వాడో స్పష్టంగా చెప్పలేదు. మనుస్మృతిని నిరసిస్తూ, మహిళా సాధికారత గురించి రాహుల్‌గాంధీ ప్రసంగాలు చేస్తున్న సమయంలోనే, ఆయన పార్టీ అధికారంలో ఉన్న కేరళంకు చెందిన ఇస్లామిక్ పండితుడు కాంతాపురం అబూబకర్ ముస్లియార్ ‘మహిళలు ఇంటి గడప దాటి బయటకు రాకూడదని, అదే ఖురాన్‌లో ఉంది’ అని ప్రకటించాడు. ఆ ఇద్దరు నేతల ప్రకటనలు, ఖురాన్--మనుస్మృతులను పోలుస్తూ వర్గీస్ జార్జ్ సెప్టెంబర్ 6న ‘ది హిందూ’ పత్రికలో ఒక వ్యాసం రాశాడు. అందులో మనుస్మృతి క్రీ.పూ 2వ శతాబ్దం నుంచి క్రీ.శ 3వ శతాబ్దం మధ్యలో రాశారని అన్నాడు. అంటే దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం నివసించినవాడు మనువు అని అర్థమవుతోంది. అయితే మనువు ఏ ప్రాంతంలో నివసించాడు? ఆయన పురాణపురుషుడా లేక చారిత్రక పురుషుడా? ఋషియా లేక పాలకుడా? అనే విషయాలకు మనువును సామాజిక శత్రువుగా చిత్రీకరించిన వారెవ్వరూ స్పష్టత నివ్వటం లేదు. సరే, మనువు ఉన్నాడు, ఆయన ఒక స్మృతి రాశాడు అని అంగీకరిద్దాం. మన దేశంలో మరో 18 స్మృతులు ఉన్నాయి. ఒక్కొక్కరూ వారికి తోచిన విధంగా స్మృతులను రాశారు. మనువు సామాజిక అంశాలను స్పృశిస్తూ తన స్మృతి రాశాడని అంగీకరిద్దాం. మనువు వల్ల నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ ఏర్పడిందని, అంటరానితనం ఆయన సృష్టించిందేనని నిందిస్తుంటారు. అది కూడా మనువు చేసిన సామాజిక ద్రోహం అని అంగీకరిద్దాం. అయితే ఆ మనుస్మృతిని అమలు చేసిందెవరు? దానిని రాసి, అమలు చేయించగలిగిన శక్తి మనువుకు ఉన్నదా? మనుస్మృతిని నేటి రాజ్యాంగంతో పోల్చి చూద్దాం. అంబేద్కర్ ఆధ్వర్యంలోని ఒక కమిటీ భారత రాజ్యాంగ రచన చేసింది. రాజ్యాంగసభ డా. బి.ఆర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ రచనకు నియమించకపోతే, ఆయన ఆ రచనకు పూనుకునేవాడు కాదు. రాజ్యాంగ రచన పూర్తి చేసినా దానిని అమలు చేసే అధికారం అంబేద్కర్‌కు లేదు. అది పార్లమెంట్‌కే ఉంది. ఆ పార్లమెంట్‌కు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వారి ద్వారా ఏర్పడిన ప్రభుత్వమే రాజ్యాంగంలోని అంశాలను అమలు చెయ్యగలవు. అలాగే మనువు చేత ఆ స్మృతి రాయించిందెవరు? ఆ స్మృతిలోని అంశాలను అమలు చేయించిన పాలకుడు ఎవరు? ఏదో ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి రాసిన ‘మనుస్మృతి’ దేశమంతటా ఎలా, ఎందుకు అమలు అయింది? మనుస్మృతి క్రీస్తు పూర్వం రెండో శతాబ్దం నుంచి క్రీస్తుశకం మూడో శతాబ్దం మధ్యలో రాసిన మాట నిజమైతే అది మన దేశంలో బౌద్ధ మతం విస్తృతమవుతున్న సమయం. అశోక చక్రవర్తి సహితం బౌద్ధం అనుసరించిన కాలం అది. గౌతమ బుద్ధుడు హైందవ సమాజంలోని ఎన్నో అంశాలను విమర్శించి తన కొత్త మార్గం ప్రజలకు పరిచయం చేశాడు. కానీ బుద్ధుడు నిరసించిన అంశాలలో అంటరానితనం అనేది ఎక్కడా కనిపించదు. అశోకుడు తన శాసనాల్లో సమాజంలోని కొందరిని అంటరానివారిగా చూస్తున్నారని, అది తప్పు అని, మనుషులంతా ఒక్కటే కాబట్టి తాను అంటరానితనాన్ని అంతం చేస్తున్నానన్న మాట ఎక్కడా రాయలేదే! కాబట్టి మనుస్మృతి ఆ కాలంలో లేదనుకోవాలా, లేక మనుస్మృతిలో సామాజిక వివక్షకు సంబంధించిన శ్లోకాలు లేవనుకోవాలా? అశోక చక్రవర్తి కాలంలో బౌద్ధం అధికారిక మతంగా మారిన కాలంలో మనుస్మృతికి విలువ లేకపోతే ఆ తర్వాత మనుస్మృతిలోని అంశాలకు విలువ ఎలా వచ్చింది? మరుగునపడిన మనుస్మృతిని తిరిగి వెలుగులోకి తెచ్చి, వివక్షతో కూడిన ఆ స్మృతిని అమలు చేసిన రాజు ఎవరు? భారతదేశం అనే భావననే నిరసించే చరిత్రకారులు మన దేశంలో ఉన్నారు. వారి రాతల ప్రకారం భారతదేశమనేది ఏ ఒక్క కాలంలో కూడా ఒక రాజవంశ పాలనలో లేదు. ఏ ప్రాంతాన్ని ఎవరు జయించుకుంటే అది వారి పాలనలో ఉంది. అటువంటప్పుడు దేశంలోని అన్ని ప్రాంతాలలో మనుస్మృతి ఎలా అమలవుతుంది? మన దేశ దక్షిణ భాగమైన తమిళ ప్రాంతాలు ఉత్తర భారతదేశ వంశాల పాలనలో ఎన్నడూ లేవు. కాబట్టి మనుస్మృతి అమలు ఈ ప్రాంతంలో జరిగే అవకాశం లేదు. కానీ మనుస్మృతికి వ్యతిరేకంగా రాజకీయ ఉద్యమాలు తీవ్రంగా నడిచింది తమిళ ప్రాంతంలోనే. తమిళ ప్రాంతంలోకి మనుస్మృతి తెచ్చిందెవరు? భారతదేశం వైవిధ్యభరితమైనది. భిన్నభాష, సంస్కృతుల సమూహాల కలయిక. ఎవరి ప్రాంతంలో వారే హీరోలు, మతపరమైన ఆచారాలు, ఆరాధనలు అన్నింటిలోనూ భిన్నత్వమే. అంతగా తమ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేసిన ఈ సమూహాలు ఒక్క మనుస్మృతి అమలులో మాత్రం ఏకమయ్యాయనుకోవాలా? ఎన్నో చిన్న చిన్న సామాజిక అంశాలకు స్థానికంగా తిరగబడిన సమూహాలు మన దేశంలో చిరకాలంగా ఉన్నాయి. అటువంటి తిరుగుబాటు మనస్తత్వం కలిగిన భారతదేశ సమూహాలు మనువు వచ్చి తన స్మృతిని అమలు చేస్తుంటే తిరగబడకుండా ఉంటాయా? మనుస్మృతి అమలుకు వ్యతిరేకంగా అటువంటి తిరుగుబాట్లు ఈస్ట్ ఇండియా కంపెనీ రాక ముందు ఎక్కడా జరిగిన సాక్ష్యాధారాలు లేవు. మనువు చారిత్రక పురుషుడు అవునో కాదో తెలియదు. మనువు తన స్మృతి రాసింది సంస్కృతంలో. ఆ కాలానికి తాళపత్రాలు ఉన్నాయో లేదో! కాబట్టి మనుస్మృతి మౌఖికమే. మౌఖిక స్మృతిని ఎవరైనా సవరించి తమ సొంత శ్లోకాలను జత చేసే అవకాశముంది. ఈ విషయం ఆర్యసమాజ్ వారు తమ పరిశోధనా గ్రంథంలో ప్రస్తావించారు. నేడు అమలులో ఉన్నది భారత రాజ్యాంగం. మనుస్మృతి అమలులో లేదు. దానిని ఎవరూ అమలు చెయ్యలేదు కూడా. అయినా మనుస్మృతి, మనువాదం అనే మాటలు ఎవరైనా మాట్లాడుతున్నారంటే అది వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసమే. బీఎస్పీకి ఒక సమయంలో మనువాద నినాదం రాజకీయంగా లబ్ధి చేకూర్చింది. ఇప్పుడు రాహుల్‌గాంధీ ఆ నినాదంతో లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఏ మేరకు అనేది 2027 యూపీ ఎన్నికల్లో తేలుతుంది.

# ప్రజావాణిలో 111 అర్జీల స్వీకరణ



**వేకువ సమయం సెప్టెంబర్ 28 కీసర ప్రతినిధి :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు 111 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌రెడ్డి తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆలకించారు. భూ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై అర్జీలు అందాయి. దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



**కలెక్టర్‌కు పెయింటింగ్‌లు అందజేసిన విద్యార్థులు**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. విద్యార్థులు రూపొందించిన కళాఖండాలను ప్రదర్శించడంతో పాటు, కలెక్టర్ మను చౌదరి పోర్ట్రెయిట్, ‘రైజింగ్ తెలంగాణ’ థీమ్‌తో రూపొందించిన చిత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను కలెక్టర్, అదనపు కలెక్టర్ అభినందించారు.

# ప్రజావాణికి 51 దరఖాస్తులు: ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ దేవ సహాయం



నాగర్‌కర్నూల్ సమయం ప్రతినిధి సెప్టెంబర్ 28: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 51 అర్జీలు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఓ) పాండు, కలెక్టరేట్ పరిపాలనాధికారి (ఏవో) చంద్రశేఖర్‌లతో కలిసి అదనపు కలెక్టర్ దేవ సహాయం ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. వచ్చేనెల నుంచి ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజర్ నమోదు చేసేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ - దిష్టిబొమ్మ దహనం!

మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 28 వేకువ సమయం ప్రతినిధి) : భారత ఎన్నికల సంఘం స్వతంత్రతను దెబ్బతీస్తూ, పారదర్శకత లేకుండా ఏకపక్ష నిర్ణయాలతో ఓటర్ల హక్కులను కాలరాస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరికి నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ర్యాలీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది.ముందుగా ఉదయం క్యాంపు కార్యాలయం నుండి ఈ నిరసన కార్యక్రమం ఉత్సాహంగా మొదలైంది. క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా కదలివెళ్లారు.అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు చేరుకోగానే, జిల్లాలోని పలు మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు ఈ ర్యాలీలో బాగమయ్యారు. ఈ భారీ నిరసన ప్రదర్శనలో వివిధ మండలాల అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, టౌన్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల (వివిధ సెల్స్) సభ్యులు, మహిళా విభాగం అధ్యక్షురాళ్లు, ఎన్.ఎస్.యు.ఐ, నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి రాకతో మహబూబాబాద్ వీధులు కాంగ్రెస్ శ్రేణులతో కిక్కిరిసిపోయాయి.అక్కడి నుండి నాయకుల, కార్యకర్తల నినాదాల మధ్య భారీ ర్యాలీగా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకోవడం జరిగింది. కలెక్టర్ ఆఫీస్ వద్దకు చేరుకున్న అనంతరం, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రెసిడెంట్ డాక్టర్ ఉమా మురళి నాయక్, ఆధ్వర్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ధర్మపోరాటంలో కదిలివచ్చి, తమ ఐక్యతను చాటి ఈ నిరసన కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడికి, కౌన్సిలర్లకు, యువజన విభాగాలకు కార్యకర్తలకు డాక్టర్ ఉమా మురళి నాయక్, ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# వికాస్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం అధ్వాన స్థితి.. చిన్నారుల సేవలు ఎక్కడ?

వేకువ సమయం సెప్టెంబర్ 28 కీసర ప్రతినిధి : రోజుల తరబడి మూసివేత.. చుట్టూ చెత్తాచెదారం.. పట్టించుకోని అధికారులు? కీసర మండలం నాగారం: చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ అందించాల్సిన అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ లోపాలతో మూసివేతకు గురై ఉండటం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వికాస్‌నగర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ప్రస్తుతం చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణంలో కనిపిస్తోంది.

**చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన కేంద్రం.. వెలవెలబోతున్న వైనం**

స్థానికుల వివరాల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రం కొంతకాలంగా సక్రమంగా తెరుచుకోవడం లేదని, దీంతో చిన్నారులకు అందాల్సిన సేవలపై అనిశ్చితి నెలకొంది. కేంద్రం పరిసరాలను పరిశీలిస్తే నిర్వహణ, పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు ప్రతిరోజూ వచ్చే ప్రదేశం చుట్టూ చెత్త పేరుకుపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది.

**సిబ్బంది అందుబాటులో ఉన్నారా?**

అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది విధులకు హాజరవుతున్నారా? చిన్నారులకు పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సంబంధిత సేవలు కొనసాగుతున్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. కేంద్రం ఎందుకు మూసివేయాల్సి వచ్చింది, సేవలు ఎప్పటి నుంచి నిలిచిపోయాయి, వాటిని పునరుద్ధరించేందుకు అధికారులు తీసుకున్న చర్యలేమిటన్నది స్పష్టత రావాల్సి ఉంది.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**

ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలు సేవలు అందిస్తోంది. అలాంటి కేంద్రం నిర్వహణ విషయంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. కేంద్రం పరిస్థితిని పరిశీలించి, వాస్తవ కారణాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. తక్షణమే సేవలు పునరుద్ధరించాలని డిమాండ్




వికాస్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని వెంటనే శుభ్రపరిచి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. సిబ్బంది అందుబాటును నిర్ధారించి, చిన్నారులకు పోషకాహారం, విద్య, ఆరోగ్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం భవనాలు కావని, చిన్నారుల ఆరోగ్యం-విద్య-భవిష్యత్తుకు పునాది వంటివని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి వికాస్‌నగర్ కేంద్రం పరిస్థితిపై సమగ్రంగా పరిశీలించి, సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.






# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ జిల్లాలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

## పాలమూరులో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఎం ఎం జి ఎం ఆర్ చైర్మన్ కొత్వల్

మహబూబ్‌నగర్ : కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) శ్రీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సంజీవ్ ముదిరాజ్ గారు, స్థానిక మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.ఒబెదుల్లా కొత్వాల్ గతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (GMR) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్ష పాతత్వం పాటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినదించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, ఎన్నికల వ్యవస్థను రాజకీయంగా పావుగా వాడుకుంటూ అనైతిక రాజకీయాలకు పాల్పడుతుందని బిజెపి తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యాంగ సంస్థలను బీజేపీ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని మండిపడ్డారు. ప్రజా స్వామ్యానికి వెన్నెముకగా నిలవాల్సిన ఎన్నికల వ్యవస్థను సైతం బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాలకు వాడుకుంటూ ఓట్ చోరీకి పాల్ప డిందని తెలిపారు. రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలనే బీజేపీ ప్రయత్నాలను దేశ ప్రజలు సహించరని హెచ్చరించారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కే చర్యలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రజల తీర్పును ప్రతిబింబించాలి తప్ప అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారకూడదని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) విషయంలో ఇతర కమిషనర్ల అభిప్రాయాలను పక్కన పెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను అడ్డు పెట్టుకుని సర్ పేరుతో బిజెపి పెద్ద ఎత్తున ఓట్ చోరీకి పాల్పడిందని గతంలో ఆధారాలతో సహా రాహుల్ రాహుల్ గాంధీ వివరించారని తెలిపారు.సీఈసీ జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలను మిగతా ఇద్దరు కమిషనర్లు గత పది నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు తెలియజేసిన విషయాన్ని ఇండియన్ ఎక్స్ ప్రెస్ బయట పెట్టడంతో.. రాహుల్ గాంధీ చెప్పిన ఓట్ చోరీ అంశం మరోసారి రుజువైందని అన్నారు. గతంలో అత్యంత అవినీతి అధికారి ముద్రపడ్డ జ్ఞానేశ్ కుమార్ సీఈసీ గా నియమించడం ద్వారా బీజేపీ ఎన్నికల వ్యవస్థను




కలుషితం చేసిందని పేర్కొన్నారు.మా దేవరకద్ర నియోజకవర్గంలో చిన్న చిన్న కారణాలు చూపి సుమారు 73,000 మంది ఓటర్లకు అకారణంగా నోటీసులు ఇచ్చి వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాలరాయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన తైక్వాండో క్రీడాకారులకు గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందనలు



వనపర్తి : కరీంనగర్‌లో ఆగస్టు 8, 9 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో వనపర్తి జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ ప్రతిభ ఆధారంగా అక్టోబర్ 2, 3, 4 తేదీల్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వారు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం తన స్వగృహంలో సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలోనూ రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, బాలిశ్వర్ రెడ్డి, వెంకట్ సాగర్, శంకరయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జోహేబ్ హుస్సేన్, గౌడ నాయక్, మహేష్, మందా రాము, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపల్ ఆఫీస్‌లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం




మక్తల్ : మున్సిపల్ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వాకిటి మానస హనుమంతు , మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్య పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బ్యాంకు ఖాతాల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రజలు తమ బ్యాంకు ఖాతాలు, ఫోన్ ద్వారా జరిగే ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతాలను ఉపయోగించేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫ్రాలు, బ్యాంకు సంబంధిత సందేశాలు, లింకులు లేదా ఇతర అనుమానాస్పద మెసేజీలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత వివరాలు, ఫ్రాలు ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. ఏదైనా అనుమానం కలిగితే సంబంధిత బ్యాంకు అధికారులను లేదా అధికారిక టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్య కూడా ప్రజలు బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవాలని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) అధికారులు SIRD సెక్రటరీ క్ కుర్మయ్య పాల్గొని ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ లావాదేవీలలో పాటించాల్సిన భద్రతా జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక విషయాల్లో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

## ఓటర్ల జాబితా సవరణ లోపాలపై కాంగ్రెస్ మహా ధర్నా





ట్యాంక్‌బండ్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ధర్నాలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ వీర్లపల్లి శంకర్

హైదరాబాద్ : ట్యాంక్‌బండ్‌పై కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలను నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) ఆధ్వర్యంలో సోమవారం మహా ధర్నా నిర్వహించారు. TPCC అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్ లిబర్టీ/డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా SIR ప్రక్రియలో జరిగిన లోపాలను సరిదిద్దాలని, ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కులు, ఓటు హక్కు పరిరక్షణకు సంబంధించిన అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## మాగనూరు మండలంలో మహా ఇసుక దోపిడి

- భారత్ బెంజిలా ద్వారా అక్రమ ఇసుక రవాణా
- ఇసుక లారీలను అడ్డుకున్న రైతులు
- పోలీసులకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన కదలని వైనం
- అక్రమ ఇసుక రవాణా దారులపై చర్యలు తీసుకోకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మక్తల్ బిజెపి, కిసాన్ మోర్చా నాయకుల హెచ్చరిక

మక్తల్ : ఒకవైపు ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు అక్రమ ఇసుక రవాణా దారులు యతేచ్చేగా ఇసుక దోపిడీ కొనసాగిస్తున్నారు. మాగనూరు మండలం అడవి సత్యారం, అమ్మపల్లి గ్రామ శివారులోని వాగులు కృష్ణానది నుంచి అడ్డు అదుపు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఎన్నోసార్లు రైతులు ఇసుక లారీలను అడ్డుకొని రెవెన్యూ మరియు పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. దీనిని అవకాశం గా తీసుకొని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారు పగలు రాత్రి తేడా లేకుండా భారత్ బెంజ్ ల ద్వారా పెద్ద ఎత్తున ఇసుకను తవి తీసుకెళుతున్నారు. ఈ విషయం తెలుసుకుని రైతులు అటు అడ్డుకోబోతే వారిపైకి దాడులకు పాల్పడుతున్నారని సమాచారం. వాస్తవానికి ప్రస్తుత ఎల్ ని నో పరిస్థితిలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాగులు వంకలు, నదుల నుండి ఇసుకను తరలించకూడదు. ఒకవేళ అడ్డు అదుపు లేకుండా ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు మరింత పడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలో కూడా ఇక్కడి నుండి పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అప్పుడు కూడా ఇలాగే రైతులు ఇసుక దోపిడీని అడ్డుకుని అధికారులకు సమాచారం అందిస్తే వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా దోపిడీదారులకు మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కూడా రైతులు ఈ సమాచారాన్ని అధికారులకు అందజేసిన పట్టించుకోకపోవడం దురదృష్టపురం. కాగా అక్రమ ఇసుక రవాణా దారులపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడమే కాకుండా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిజెపి కిసాన్ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు వెంకట రాములు, భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డిలు హెచ్చరించారు.







# ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి: ప్రభుత్వ విప్






**కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా**
**కేంద్రం తీరుపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యేలు యెన్నం, జి.మధుసూదన్ రెడ్డి**

మహబూబ్ నగర్ : దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎన్నికల సంఘం స్వతంత్రత, విశ్వసనీయతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున మహాధర్నా నిర్వహించాయి. ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తోలి పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం మార్పులు తీసుకురావడం రాజ్యాంగ సంస్థల స్వయంప్రతిపత్తిపై తీవ్ర సందేహాలను కలిగిస్తోందని మండిపడ్డారు. గతంలో సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన నిష్పక్షపాత ఎంపిక కమిటీ ఏర్పాటవగా, అనంతరం పార్లమెంటు చట్టం ద్వారా న్యాయవ్యవస్థ ప్రాతినిధ్యాన్ని తొలగించి తమకు అనుకూలంగా మార్పులు చేశారని ఆరోపించారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలో టీ.ఎన్. శేషన్ వంటి ప్రధాన ఎన్నికల కమిషనర్లు నిర్భయంగా వ్యవహరించి విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారని ఆయన గుర్తుచేశారు. దేశ యువత ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలని ఆశిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం మాత్రం రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని తన స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని విమర్శించారు. ఓటర్ల జాబితా రూపకల్పన, నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతూ, తమకు నచ్చిన వ్యక్తులకు కీలక పదవులు అప్పగిస్తోందని ధ్వజమెత్తారు. కీలక రాజ్యాంగ, పరిపాలనా వ్యవస్థల్లో అనుకూల వ్యక్తులను చేర్చి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటి ఎన్నికల సంఘంపైనా రాజకీయ ప్రభావం చూపించే యత్నాలు చేయడం దారుణమన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, దోమ పరమేశ్వర్, రాములు యాదవ్, ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, ఎస్టీ సెల్ లింగం నాయక్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



సమయం, మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28: తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వక్తలు కొనియాడారు. తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న శ్రీ శివమార్కండేయ దేవాలయ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి డా. పానుగంటి బాలరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలనే తపనతో జీవితాంతం పోరాడిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ కోసం ఆయన చేసిన కృషి, త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం ఆయన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. టీపోపా జిల్లా అధ్యక్షుడు డా. భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆయనను తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి, ఆయన పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు సూర ప్రతాప్, దాసు వేంకటేశ్, కుకుడాల బాలకృష్ణ, జన్ను వేంకటేశ్, కెంచె రవిప్రకాష్, పల్లాటి బుచ్చన్న, బోగం శివాజీ, శ్రీరాం జంబులయ్య, కోడి సుకుమార్, వాసి రాజు, ఏరువ దివాకర్, భీంపల్లి శ్రీనివాస్, గుర్రం కృష్ణయ్య, కడదాసు శ్రీనివాస్, బోగం వేంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి



గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్దీపురం భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పోషించిన పాత్ర, ఆయన ధైర్యసాహసాలు, దేశం పట్ల ఆయనకున్న నిబద్ధత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, నేటి సమాజంలో నెలకొన్న సమకాలీన సమస్యలపై యువత చైతన్యంతో ముందుకు సాగాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు వడ్డే వీరేష్, వి. రవి, పి డి ఎస్ యు జిల్లా ఇన్చార్జ్ వెంకటేష్ మరియు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ చంటి, ప్రదీప్, చింటూ, అశోక్ , అరీఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్



వనపర్తి : వనపర్తి జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు వనపర్తి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సెప్టెంబర్ 28న నిరసనలు నిర్వహించాలని టీపీసీసీ పిలుపునిచ్చినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి. TG టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డీసీసీ కార్యదర్శిడ కొత్తకోట మండల ఇంచార్జ్ రమేష్ ముదిరాజు అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి అమరచింత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి రవికాంత్, అమరచింత మండలం ఇంచార్జ్ కృష్ణారెడ్డి, అమరచింత పట్టణ ఇంచార్జ్ చీ.జీ బోయాజు గారు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వభారతి స్కూల్ లో సర్టిఫికెట్ల గోల్ మాల్

**- సీజ్ చేయాలని డిమాండ్‌లి**
**ఒకే కుటుంబంలో రెండు కులాలు.. కూతురికి ఎస్సీ, భార్యకు బీసీ-బీ.**
**భార్య కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయాలి**

ఆత్మకూర్ సెప్టెంబర్ 28 : విద్యార్థులకు నీతి నేర్పాల్సిన పాఠశాలే అవినీతికి నిలయమా? అనేలా వనపర్తి జిల్లా ఆత్మకూరులోని విశ్వభారతి పాఠశాల వ్యవహారం బయటపడింది. పాఠశాల అధినేత తన కుటుంబ ప్రయోజనాల కోసం రిజర్వేషన్ వ్యవస్థను అడ్డంగా వాడుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.

ఆరోపణల్లోని అసలు మోసం:

పాఠశాల నిర్వాహకుడు ఎ.బాలరాజు (బీసీ-బీ కురుమ) తన సొంత కూతురి కోసం ఎస్సీ (మాదాసి కురువ) నకిలీ కుల ధ్రువీకరణ పత్రం సృష్టించి ఎంబీబీఎస్ సీటు పొందారని, అదే వ్యక్తి భార్య ఆత్మకూరు మున్సిపాలిటీ 4వ వార్డులో బీసీ-బీ మహిళా రిజర్వేషన్ (Sl.No.11) లో కౌన్సిలర్ గా కొనసాగుతున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. తన సొంత స్కూల్ లో చదివే బీసీ విద్యార్థుల టీసీలను మార్చి ఈ దందా చేస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ మోసంపై ఎలాంటి చర్యలు ఉంటాయి? ఈ వ్యవహారం నిజమైతే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయి. స్కూల్ పై నకిలీ సర్టిఫికెట్లకు సహకరించినందుకు విద్యాశాఖ స్కూల్ గుర్తింపును రద్దు చేస్తుంది. ప్రభుత్వం ఇచ్చే బెస్ట్ అవైలబుల్ సీట్లు రద్దు చేసి, రికార్డులను సీజ్ చేసే అధికారం ఐజూా కు ఉంది- క్రిమినల్ కేసు రాజు/రూ సర్టిఫికెట్ల నియంత్రణ చట్టం 1993 ప్రకారం, IPC 420, 468, 471 సెక్షన్ల కింద 7 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. కలెక్టర్ విచారణలో సర్టిఫికెట్ రద్దయితే దానితో పొందిన ఎంబీబీఎస్ సీటు కూడా రద్దవుతుంది- కౌన్సిలర్ పదవి: తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం బిసి బి కుల ధ్రువీకరణ పత్రంతో కూతురికి ఎస్సీ సర్టిఫికెట్లతో గెలిస్తే పదవి అనర్హత అవుతుంది. భార్య వెంటనే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే కలెక్టర్ విచారణ జరిపి పదవి నుండి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఇప్పటికే (ఫైల్ నం. 338055, తేదీ 26/09/2026) ఎఫ్ఐఆర్ నమోదు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, DEO, మున్సిపల్ కమిషనర్ సంయుక్తంగా విచారణ జరిపి విశ్వభారతి స్కూల్ ను సీజ్ చేసి, నిజమైన పేద ఎస్సీ, బిడ్డలకు న్యాయం చేయాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



## భగత్ సింగ్ స్ఫూర్తితో... పాలస్తీనా, క్యూబా, ఇరాన్ ప్రజలు చేసే పోరాటాలకు భారత ప్రజలు మద్దతుగా నిలవాలి

**జ హనుమంతు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**

వనపర్తి : స్వేచ్ఛ, సార్వభౌమత్వం కోసం పాలస్తీనా, క్యూబా, ఇరాన్ ప్రజలు చేసే పోరాటాలకు భగత్ సింగ్ స్ఫూర్తితో భారత ప్రజలు మద్దతుగా నిలవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి హనుమంతు అన్నారు. భగత్ సింగ్ 119 వ జయంతి వారోత్సవాలలో భాగంగా నేడు జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా ప సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి హనుమంతు మాట్లాడుతూ భగత్ సింగ్ వలస ఆధిపత్యాన్ని సవాలు చేసి స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్వహించడం వల్ల బ్రిటిష్ వలసవాదులు దేశాన్ని విడిచి వెళ్లారని అన్నారు. పాలస్తీనా క్యూబా,ఇరాన్ లో ప్రజలు ఆదిపత్యం,ఆక్రమణ, బలవంత ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రజలకు మనం చూపే సంఘీభావం అంతర్జాతీయ వాద స్ఫూర్తిని సజీవంగా ఉంచుతుందని పేర్కొన్నారు. నేడు భారతదేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కూడా అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిడికి తలొగ్గి వాణిజ్య ఒప్పందం చేసుకొని మన వ్యవసాయ రంగానికి ఉరితాళ్లు బిగిస్తుందని అన్నారు. రష్యా ఆయిల్ కొనవద్దనే ఆంక్షలకు తలొగ్గడం ద్వారా మన ఆయిల్ ఖర్చు పెరిగి ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని అన్నారు. ఆధానీ మీద కేసు రద్దు కోసం తపించి అమెరికా ఆంక్షలుకు భారత ప్రభుత్వం లొంగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం కనీసం ఇరాన్ మీద దురాక్రమణ ఖండించలేదని, పాలస్తీనా లో నరమేధాన్ని ఖండించలేదని, దురహంకారి ఉన్మాది ఇజ్రాయిల్ ను పితృదేశమని కితాబు ఇచ్చిన మోడీ మృత్యుహేళనను సమర్ధిస్తున్నాడని అన్నారు. ఈ నేపథ్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే భగత్ సింగ్ సందేశం స్ఫూర్తి అని భారతదేశ నుంచి పాలస్తీనా క్యూబా వరకు స్వేచ్ఛ కోసం జరిగే పోరాటాలను భగత్ సింగ్ స్ఫూర్తి ని కొనసాగిస్తూ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వనపర్తి సబ్ డివిజన్ కార్యదర్శి గణేష్ అధ్యక్షత వహించగా ఆత్మకూరు సబ్ డివిజన్ కార్యదర్శి ప్రసాద్ సబ్ డివిజన్ నాయకులు కె రాజన్న సి రాజు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి వెంకటయ్య ప్రజాసంఘాల నాయకులు ఏదోట్ల కురుమన్న చెన్నయ్య శీను వెంకటేశు గోవిందమ్మ గట్టమ్మ నిరంజన్ దేవమ్మ రాముడు అభిషావలి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.




## షాహిద్ భగత్ సింగ్ 119 జయంతి సందర్భంగా PDSU -pyL ఆధ్వర్యంలో సెమినార్



ఆత్మకూరు : భారత జాతీయ ఉద్యమ వీరుడు షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి యువత కు మార్గదర్శం కావాలి ఈరోజు ఆత్మకూరు పట్టణంలోని పారామెడికల్ కళాశాలలో పిడిఎస్యు పివైఎల్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి హనుమంతు అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో అందరికీ పేదలందరికీ ఉచిత విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని స్లోగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. మోడీ ప్రభుత్వం కుల మతోన్మాద ఫాస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. పాలస్తీనా క్యూబా ప్రజల న్యాయమైన పోరాటకు దేశ ప్రజలంతా సంఘీభావంగా నిలబడాలన్నారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మాల చర్యలను నిరసించాలి. దేశంలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల ఆర్థిక దోపిడికి వత్తాసు పలుకుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలి. దేశం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలను ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పిడిఎస్యు పివైఎల్ కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు మమేకమై కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజనలు ముందుండాలని పిలుపునిచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు





**మహబూబాబాద్ జిల్లా;(సెప్టెంబర్ 28 వేకువ సమయం ప్రతినిధి);** జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (225) అర్జీలు, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రతీ ఒక్కరూ ఆన్లైన్ ముఖ చిత్రం హాజరులో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో, మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ రెవిన్యూ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల (ఇంచార్జ్) పురుషోత్తం లతో కలిసి,వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం పై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన

**ప్రతీ ఒక్క ఉద్యోగి ఆన్లైన్లో ముఖ చిత్రం హాజరులో నమోదు చెయ్యాలి. - కలెక్టర్ స్నేహ శబరిష్**

అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పిన వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. గురుకుల హాస్టల్స్, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు కావలసిన ప్రతిపాదనలను సంక్షేమ శాఖల స్పెషల్ అధికారులు సత్వరమే అందజేయాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కోసం పట్టభద్రులైన ఓటర్లు ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (93) అర్జీలను ప్రజలు అందజేయగా మహబూబాబాద్ , ఆర్డీవో కార్యాలయాల్లో ( 03), ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు (123) వచ్చాయి. ఈ ప్రజావాణిలో కార్యక్రమంలో డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిహెచ్ఎస్ఓ జీ. మరియన్న, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ యువతకు సదాస్ఫూర్తి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు
- ఏబీవీపీ ఆధ్వర్యంలో అమరవీరుడు భగత్ సింగ్ 119వ జయంతి



నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి సెప్టెంబర్ 28: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుడు భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, నగర సంయుక్త కార్యదర్శి శివ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర సమరయోధుడు,అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, ఆయన చూపిన తెగువ, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు.ఇంక్విలాబ్ జిందాబాద్” అనే నినాదంతో బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ యువతకు సదాస్ఫూర్తి, భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్,వంశీ,రాము,లోకేష్, వెంకటేష్, మహేష్,మహేష్, మార్కండేయ, గాయత్రి,సాధిక, స్వాతి, కృష్ణవేణి,వైశాలి ఏబీవీపీ నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపాలిటీలో షాడోలు ఎవరూ లేరు నిరాధార ఆరోపణలు తగవు: చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి



సమయం ప్రతినిధి: గద్వాల జిల్లా గద్వాల మున్సిపాలిటీ రెవెన్యూ విభాగంపై వస్తున్న అవినీతి, అక్రమ వసూళ్ల ఆరోపణలపై చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి స్పందించారు. మున్సిపాలిటీలో షాడోలు ఎవరూ లేరని, ప్రజలకు సంబంధించిన వ్యవహారాల్లో అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా డబ్బులు అడిగినా, అవినీతికి పాల్పడినా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు, వికలాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 28 వేకువ సమయం ప్రతినిధి) : మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో విద్యార్థులకు ట్యాబ్ లు, వికలాంగులకు వీల్‌చైర్లను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,,,విద్యార్థులు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. వికలాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు, వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వికలాంగులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కురవి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి.




మహబూబాబాద్ జిల్లా; (సెప్టెంబర్ 28 వేకువ సమయం ప్రతినిధి) : ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.డ్రంక్ అండ్ డ్రైవ్, గుడుంబా, గంజాయిపై ప్రత్యేక నిఘా, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.కురవి పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ముల్లంగి మోహన్ రెడ్డి తెలంగాణ ఎసెన్స్ మహబూబాబాద్ జిల్లా కరస్పాండ్ సెప్టెంబర్ 28మహబూబాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని కురవి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి., ఐపీఎస్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది యూనిఫాంను పరిశీలించారు,పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని తెలిపారు.పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసులపై విశ్వాసం పెంపొందించేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ వాటిని పరిశుభ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని సూచించారు. స్టేషన్‌లోని లాక్‌అప్, e-COPS, రైటర్స్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించిన ఎస్పీ, CCTNS, e-Summons, e-Sakshya, ఆన్‌లైన్ ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్స్, టీజీ–కాప్ తదితర పోలీసింగ్ వ్యవస్థల అమలుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, గంజాయి నేరస్థులు, బూజర్స్, సి సి టీవీ, సర్వైలెన్స్ తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత**

మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు, వారి భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్, గుడుంబా, గంజాయిపై ప్రత్యేక నిఘా**

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. గుడుంబా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని తెలిపారు. గంజాయి వినియోగం, విక్రయాలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు గ్రామాలు, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**

అత్యవసర పరిస్థితుల్లో బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే సమయం, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బంది, పెండింగ్ కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల్లో చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, పోలీసులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.

## ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ పై దేశద్రోహం కేసు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలి - సిపిఎం




మహబూబాబాద్, జిల్లా: (సెప్టెంబర్ 28 వేకువ సమయం ప్రతినిధి) : దేశంలో ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదులా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సాదులా శ్రీనివాస్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల సంఘం అనేది స్వతంత్ర సంస్థగా ఉండాలి. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా ఎన్నికల సంఘం మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. – ఓట్ల చోరీకి సహకరిస్తున్నారు: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుండి ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించడం, అధికార పార్టీకి అనుకూలంగా నకిలీ ఓట్లను చేర్చడం ఎన్నికల సంఘం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపించారు– ఎన్నికల నియమాల ఉల్లంఘన: ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నా, డబ్బులు, మద్యం పంచుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై దాడి: ఎన్నికల సంఘం తీరు వల్ల ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పోతోందని, ఇది రాజ్యాంగంపై, దేశంపై చేస్తున్న ద్రోహమేనని అన్నారు. ఎన్నికల ప్రధాన అధికారిగా ఉంటూ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వ్యక్తే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నందున ఆయనపై దేశద్రోహం కేసు పెట్టాలని, వెంటనే ఆ పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, పట్టణ కార్యదర్శి, బానోతు సీతారాం నాయక్, దుద్దెల రామ్మూర్తి, సమ్మెట రాజమౌళి రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న 15, వార్డ్ కౌన్సిలర్ బానోతు బాబు, గౌని వెంకన్న మహమ్మద్ రజాక్, మందుల మహేందర్ సుధాకర్, అచ్చ నగేష్ పాటి సారయ్య సుగుణ, అల్వాల ఆనంద్ పట్ల మధు, సింహాద్రి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన...



గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో వయోవృద్ధుల సంక్షేమం మరియు సాధికారత వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత మరియు వయోవృద్ధులపై వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి (DWO) శ్రీమతి డి.సునంద ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు OTP, ATM/డెబిట్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మరియు వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించరాదని సూచించారు. అలాగే వయోవృద్ధులపై జరిగే వివిధ రకాల వేధింపులను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (LDM) శ్రీ శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని వయోవృద్ధులకు డిజిటల్ అక్షరాస్యత, సురక్షిత బ్యాంకింగ్ విధానాలు మరియు సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ శాఖ సైబర్ బ్రాంచ్ ప్రతినిధి శ్రీ రమేష్ చారి సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ శ్రీసంగాల అయ్యపు రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ లక్ష్మారెడ్డి, మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది, ప్రణామ్ డే కేర్ సెంటర్ నిర్వాహకులు మరియు వయోవృద్ధులు పాల్గొన్నారు...

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**మహబూబాబాద్ జిల్లా; (సెప్టెంబర్ 28 వేకువ సమయం ప్రతినిధి);** రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలి. ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు-విద్యార్థుల హాజరు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు.శీతాకాలం దృష్ట్యా వెచ్చని నీరు, దుప్పట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలి.దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు.డ్యాష్‌బోర్డ్, ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలి. రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలను క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటు చేసుకోవడం పై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు. విద్యార్థులకు



అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. సాధ్యమైన చోట్ల వంటశాలల ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా, ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించి, వాటి వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులు, సమస్యల పరిష్కార చర్యలను కూడా పోర్టల్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు.జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ఏదైనా ప్రతికూల నివేదిక వచ్చినప్పుడు సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను ప్రస్తుతం డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని సీఎస్ ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు చేపట్టాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా నవీకరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు.వీడియో కాల్ (ఫ్రెండ్స్) తర్వాత సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర అన్ని విభాగాలకు సంబంధించి జిల్లాలో ఉన్న (123) వసతి గృహాల నిర్వహణలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా పిల్లలకు సౌకర్యాలు కల్పించాలని, ఫిర్యాదుల బాక్సులను మెయింటైన్ చేయాలని, ప్రత్యేక అధికారులు ప్రతినిత్యం గమనిస్తూ బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సమయాలలో వసతి గృహాలను సందర్శించాలని ఆదేశించారు, పిల్లలకు మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని అవసరమున్న చోట వైద్యుల చేత కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు, వసతి గృహాల లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తనకు ఫోన్ లేదా మెసేజ్ చేయాలని కలెక్టర్ వసతి గృహాల ఆర్ సి ఓ లు డి సి ఓ లకు సూచించారు.సంక్షేమ హాస్టల్‌లో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి బుష్ క్లియరెన్స్ చేయాలనీ... అన్నీ హాస్టల్ లో ఎలాంటి పిచ్చి మొక్కలు, చెత్త చేదారం లేకుండా చేయాలన్నారు.అన్నీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొని హాస్టల్ లను క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిద్దిద్దా లన్నారు. అలాగే ప్రతీ హాస్టల్ ని సందర్శించి ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాల ప్రస్తుత పరిస్థితి అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుంద లేదా అని కూడా పరిశీలించి నివేదిక లను సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, మైనార్టీ అధికారిని, డిఆర్ఓ నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ఇంచార్జ్ డిఈఓ శ్రీరాములు, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస రావు, అన్ని విభాగాల ఆర్సిఓలు, డిసిఓలు పాల్గొన్నారు.

# ‘సర్’ జ్ఞానేశ సంకటంలో సర్కార్!

సమయం ప్రతినిధి : భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న తీరును ఇటీవలికాలంలో నేనూ పలుమార్లు ఆక్షేపించాను. ‘సర్’ (ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ అమలుపై సీఈసీ, ఆయన సహచర ఎన్నికల కమిషనర్ల (ఈసీ) మధ్య అభిప్రాయ భేదాలను పాత్రికేయురాలు రితికా చోప్రా ఇటీవల బహిర్గతం చేశారు. ఆమె పరిశోధనాత్మక కథనాన్ని ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ ప్రచురించకపూర్వమే ఆ రాజ్యాంగ సంస్థలో పరిస్థితులు సజావుగా లేవన్న వాస్తవం మనలో చాలా మందికి తెలుసు. త్రిసభ్య రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం సమైక్యంగా బాధ్యతలు నిర్వర్తించడం లేదని ఇప్పుడు ప్రజాబాహుళ్యానికీ తెలిసిపోయింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రత గురించి భారతీయ ఓటర్లు కలవరపడుతున్నారు. ఆరోపణలు వెల్లువెత్తుతున్నా జ్ఞానేశ్ కుమార్ నిష్క్రమించడం లేదు. తనపై వచ్చిన నిందారోపణలతో ఎన్నికల సంఘం ప్రతిష్ఠ మసకబారిందనే వాస్తవాన్ని గుర్తించి, నైతిక బాధ్యతతో జ్ఞానేశ్ గౌరవప్రదంగా రాజీనామా చేస్తారని ఆశించవద్దు. ఒక గౌరవనీయుడైన వ్యక్తి ఇటువంటి సందర్భాల్లో ‘వివాదాన్ని పొడిగించి భారత ప్రజాస్వామ్యానికి హాని చేసే ఉద్దేశం నాకు లేదు. కనుక నేను పదవి నుంచి వైదొలుగుతాను’ అని ప్రకటిస్తాడు. ‘నేను ఏ తప్పూ చేయలేదు. అయినప్పటికీ పదవిలో కొనసాగడం ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని ప్రభావితం చేయవచ్చు’ అని కూడా అనవచ్చు. జ్ఞానేశ్ రాజీనామాను ప్రభుత్వం ఆమోదిస్తుంది. చాలా కాలంగా తాము చెప్పినట్లు చేసిన ఈ సివిల్ సర్వీస్ అధికారిని కొంత విరామం అనంతరం ఏదో ఒక దేశానికి భారత రాయబారిగా పంపించవచ్చు. జమ్మూ–కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చిన రాజ్యాంగ అధికరణ 370 రద్దు, రామ జన్మభూమి ట్రస్ట్ ఏర్పాటు, సహకార సంఘాలను ఏకీకృత అధికార పరిధిలోకి తీసుకురావడం మొదలైన చాలా వ్యవహారాలలో ఆయన కీలక పాత్ర నిర్వహించారు కనుక ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్‌గా పంపవచ్చు. జ్ఞానేశ్ స్థానంలో సీఈసీగా మరో వీర విధేయుడిని ప్రభుత్వం నియమించుకుంటుంది. అయితే జ్ఞానేశ్ కుమార్ తనంతట తానుగా వెళ్లిపోరు. మరి, ప్రభుత్వానికి ఇది ఆమోదయోగ్యమేనా? జ్ఞానేశ్‌ను ‘నిర్వాచన్ సదన్’ నుంచి గెంటివేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను భావించడంలేదు. జ్ఞానేశ్‌ను సాగనంపేందుకు ప్రభుత్వం విముఖత చూపవచ్చు. ఆయన పట్ల ప్రేమాభిమానాలు ఉండడం అందుకు కారణం కాదు. మరేమిటి? జ్ఞానేశ్ నిష్క్రమణ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది కనుక. యూపీఏ ప్రభుత్వ చివరి రోజులలో చోటుచేసుకున్న ఘటనలు భారతీయ జనతాపార్టీలో ఎవరూ ఇంకా మరచిపోలేదు. ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతిపై వివాదాలు తీవ్రమవుతున్న కొద్దీ, పత్రికలు ప్రభుత్వ పదవులలో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని ఆ వివాదాలను మరింత పెంచేవి. పత్రికలు ఎవరిని లక్ష్యంగా చేసుకున్నా యూపీఏ పెద్దలు సదరు మంత్రులకు ఉద్వాసన చెప్పారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఒత్తిడికి లొంగిపోయే నాయకుడుగా ప్రజలకు కనిపించారు. ఇది యూపీఏకు నష్టదాయకమయింది. ఆరోపణలకు గురైన ఒక మంత్రిని తొలగించినప్పుడు పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై మరిన్ని విమర్శనాస్త్రాలను సంధించేవి. మరింత మంది మంత్రులు రాజీనామా చేయాలనే డిమాండ్ వచ్చేది. ఈ పరిణామాలు అంతిమంగా 2014 సార్వత్రిక ఎన్నికలలో యూపీఏ ఓటమికి దారితీశాయి. యూపీఏ సర్కార్ ఎదుర్కొన్న దయనీయ పరిస్థితులు తన ప్రభుత్వానికి వాటిల్లాలని నరేంద్ర మోదీ ఎందుకు కోరుకుంటారు? అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ మీడియా విమర్శలను ఆయన లెక్క చేయలేదు. నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి ఆయన ససేమిరా అంటారు. ఈ కారణంగానే విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించడంలో తాత్సారం చేశారు. జంతర్ మంతర్ వద్ద అశేష యువజనులు వారాల తరబడి చేసిన నిరసనలు ఆసేతు హిమాచలం దావానలంలా వ్యాపించే ప్రమాదమున్నదని గ్రహించిన తరువాతనే నరేంద్రమోదీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ఆదేశించారు. లేనిపక్షంలో తాను యువజనుల మద్దతు కోల్పోవలసివస్తుందని మోదీ భయపడ్డారు. కాబట్టి, ఒకవేళ ఈ ప్రభుత్వం జ్ఞానేశ్ కుమార్‌ను తొలగిస్తే, అది మోదీకి వేరేదారి లేకపోయినందువల్ల మాత్రమే జరుగుతుంది.

## భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి,యువత ఉద్యమించాలి.

వనపర్తి : భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా వనపర్తి పీజీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి గౌరవ ప్రిన్సిపల్ డా”భగవంత్ రెడ్డి గారు పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు,విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయాల స్ఫూర్తితో నేటి విద్యార్థి,యువత సమాజంలో నెలకొన్న సమస్యలపై చైతన్యంతో ముందుకు సాగాలని ప్రిన్సిపల్ భగవంత్ రెడ్డి గారు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేష్,రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఆది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మొగిలితో పాటు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

అమరచింత : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి DYFI టౌన్ కార్యదర్శి షారుఖ్ అధ్యక్షత వహించగా DYFI జిల్లా కార్యదర్శి టీ. రాఘవేంద్ర మాజీ DYFI జిల్లా ఉపాధ్యక్షులు బి. వెంకటేష్ DYFI జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ, భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహోన్నత విప్లవ వీరుడని అన్నారు. చిన్న వయసులోనే దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భగత్ సింగ్ ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. భగత్ సింగ్‌ను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని అన్నారు. యువత ఉద్యోగాలు, విద్య, ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, అన్యాయాన్ని చూసి మౌనంగా ఉండకుండా ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు.“యువతే దేశ భవిష్యత్తు. ప్రశ్నించే యువతే మార్పుకు నాంది. భగత్ సింగ్ చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తితో ప్రతి యువకుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలి. నిరుద్యోగం, విద్యా సమస్యలు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలి. భగత్ సింగ్ ఆశయాలను నినాదాలకే పరిమితం చేయకుండా మన జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్ కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం కలిగిన సమాజ నిర్మాణం కోసం యువత ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం నాయకులు రవి కుమార్, SFI జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ, DYFI మండల నాయకులు సాగర్, అజయ్, మోహన్, పోషి, జహంగీర్, శేఖర్, వెంకటేష్, రాజశేఖర్, నారి, విజయ్, రాము అంజి, వేణు,మైబ్, లడ్డు, వెంకీ, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# నాడు సర్వే చేయించింది మీరే.. నేడు ఇప్పుడు ఏడాది ఆగాలా?

మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబరు 28 వేకువ సమయం ప్రతినిధి): అధికారులే క్షేత్రస్థాయిలో సర్వే చేశారు.. మండల సర్వేయర్ నివేదిక ఇచ్చారు.. జిల్లా సర్వే అధికారి ధ్రువీకరణతో స్థల నక్షా కూడా సిద్ధమైంది. అయినా నాలుగేళ్లుగా ఒక ఎకరం భూమి కోసం పోరాడుతున్న దివ్యాంగ మహిళకు తన భూమి ఏ సర్వే నంబరులో ఉందన్నది మాత్రం తేలలేదు. పాత రెవెన్యూ రికార్డుల్లో సర్వే నం.258గా ఉన్న భూమి.. తాజాగా అధికారులు రూపొందించిన నక్షాలో 266/పార్ట్, ఎకరం 1–00గా చూపడం వివాదానికి కారణమైంది.ఈ వ్యత్యాసాన్ని తేల్చి తన భూ సమస్యకు పరిష్కారం చూపాలని నేరడ గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దీకొండ రమాదేవి సోమవారం మరోసారి జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణిలో ఆశ్రయించారు.

**2022లోనే ఎఫ్-లైన్ దరఖాస్తు**

తన భూమి సర్వే నంబరు, విస్తీర్ణం, హద్దులను నిర్ధారించాలని రమాదేవి 18-10-2022న ఎఫ్-లైన్ దరఖాస్తు చేసినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో 15-06-2026న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అదే రోజు ప్రజావాణి అర్జీ నం. ఐవీసీదీఐ15062600244 నమోదైంది.అనంతరం జిల్లా సర్వే, భూ రికార్డుల కార్యాలయం నుంచి మెమో నం. A2/269/2026, తేదీ 04-08-2026 జారీ అయింది. కలెక్టర్ ఆదేశాల అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారని, మండల సర్వేయర్ నివేదికతోపాటు జిల్లా సర్వే అధికారి ధ్రువీకరించిన స్థల నక్షా రూపొందిందని రమాదేవి పేర్కొన్నారు.

**258.. 266/పార్ట్ ఎలా?**

పాత రికార్డుల్లో తన భూమి సర్వే నం.258గా ఉన్నప్పటికీ.. అధికారుల తాజా నక్షాలో అదే భూమిని 266/పార్ట్‌గా చూపించారని రమాదేవి చెబుతున్నారు. దీంతో అసలు సర్వే నంబరు ఏదన్న ప్రశ్న తలెత్తింది. సర్వే నంబరు మారడానికి కారణం ఏమిటి? ఉపవిభాగం జరిగిందా? రికార్డుల్లో మార్పు జరిగిందా? క్షేత్రస్థాయి గుర్తింపులో పొరపాటు జరిగిందా? అనే అంశాలను అధికారులు మూల రికార్డుల ఆధారంగా తేల్చాల్సి ఉంది. గ్రామ నక్షా, టిప్పన్, సేత్వార్, ఉపవిభాగ రికార్డులు, పాత--ప్రస్తుత పహాణీలు, 1-బీ తదితర రికార్డులను పరిశీలిస్తే వాస్తవం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**మళ్లీ ప్రజావాణికి..** మొదటి వినతిపై సర్వే జరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో రమాదేవి 28-09-2026న మరోసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2022 ఎఫ్-లైన్ దరఖాస్తు, 2026 ప్రజావాణి అర్జీ, జిల్లా సర్వే శాఖ మెమో, సర్వేయర్ నివేదిక, స్థల నక్షా, పాత రెవెన్యూ రికార్డులు, శిస్తు రసీదులు తదితర ఆధారాలను సమర్పించినట్లు తెలిపారు.తాజా ప్రజావాణి సందర్భంగా సంబంధిత సర్వే అధికారులను కలెక్టర్ పిలిపించి సర్వేపై వివరాలు అడిగినట్లు రమాదేవి చెబుతున్నారు. అయితే తన భూమికి సంబంధించిన పూర్తి రీ-సర్వేను వెంటనే కాకుండా ఏడాది తర్వాత చేపడతామని అధికారులు తెలిపినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై లిఖితపూర్వక ఉత్తర్వులు తమ వద్ద లేవని ఆమె పేర్కొంటున్నారు.

**2001లో కొనుగోలు చేశానంటున్న రమాదేవి**

తన కుటుంబానికి చెందిన భూమిలో నుంచి 2001లో తన అన్న బాల్నే సోమయ్య వద్ద ఒక ఎకరం భూమిని కొనుగోలు చేసినట్లు రమాదేవి వినతిలో పేర్కొన్నారు. 2001 నుంచి 2018 వరకు వన్-బీ, పహాణీల్లో తన పేరు నమోదై ఉండేదని తెలిపారు.అయితే 2019 నుంచి సర్వే నం.258లోని తన భూమికి సంబంధించి ఇతరుల పేర్లపై పట్టా నమోదులు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.తన పేరు ఏ ఉత్తర్వుతో తొలగించారు? ఇతరుల పేర్ల నమోదు ఏ ఆధారంతో జరిగింది? తనకు ముందుగా నోటీసులు ఇచ్చారా? పేరుమార్పునకు సంబంధించిన విచారణ, ఉత్తర్వులు ఎక్కడున్నాయి? అనే వివరాలను వెల్లడించాలని ఆమె కోరుతున్నారు.

**మూల రికార్డులు పరిశీలించాలని విజ్ఞప్తి**

సర్వే నం.258లో జరిగిన పేరుమార్పులు, పట్టా నమోదులకు సంబంధించిన దరఖాస్తులు, ఆధారపత్రాలు, విచారణ నివేదికలు, నోటీసులు, నోటీసు అందజేత ఆధారాలు, మార్పిడి ఉత్తర్వులు, ఆన్‌లైన్ నమోదులను పరిశీలించాలని రమాదేవి కోరారు.ప్రస్తుత పట్టాదారులు, హక్కు కోరుతున్న ఇతరులు, అవసరమైతే సరిహద్దు భూ యజమానులకు నోటీసులు ఇచ్చి వారి వాదనలు, ఆధారాలను స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

**258, 266ను పూర్తిగా రీ-సర్వే చేయాలి**

పాక్షిక కొలతలతో సమస్య పరిష్కారం కాకపోతే సర్వే నం.258, 266తోపాటు అవసరమైన అనుబంధ సర్వే నంబర్లను పూర్తి విస్తీర్ణంలో రీ-సర్వే చేయాలని ఆమె కోరారు. సంబంధిత పక్షాల సమక్షంలో కొలతలు నిర్వహించి భూమి హద్దులను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.విచారణలో నమోదులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే చట్టబద్ధ ప్రక్రియలో వాటిని సవరించాలని.. తన హక్కు నిర్ధారణైతే సరైన సర్వే నంబరు, ఉపవిభాగం, విస్తీర్ణంతో తన పేరును నమోదు చేసి పట్టాదారు పాస్‌బుక్ జారీ చేయాలని కోరారు.




**‘ఏడాది తర్వాత’ కాదు.. గడువులో తేల్చాలి**

2022 నుంచి సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని, దివ్యాంగురాలైన తనను పదేపదే తిప్పకుండా గడువు విధించి విచారణ పూర్తి చేయాలని రమాదేవి కోరారు.వీలైనంత త్వరగా సర్వే, రికార్డుల పరిశీలన పూర్తి చేసి కారణాలతో కూడిన తుది నిర్ణయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలస్యానికి బాధ్యులెవరో పరిశీలించి, నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని కోరారు.

**సర్వే తప్పయితే.. బాధ్యత ఎవరిది?**

అధికారుల ఆదేశాలతో సర్వే జరిగి, దాని ఆధారంగా నక్షా రూపొందిన తర్వాత కూడా సర్వే నంబరుపై స్పష్టత లేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.సర్వే సరైందయితే.. దాని ఆధారంగా తదుపరి చట్టబద్ధ ప్రక్రియ ఎందుకు పూర్తి చేయడం లేదు?సర్వేలో పొరపాటు ఉంటే.. ఆ పొరపాటును గుర్తించి సరిచేయడానికి మరో ఏడాది ఎందుకు పట్టాలి? అసలు వివాదానికి మూలమైన 258–266/పార్ట్ వ్యత్యాసాన్ని మూల రికార్డులతో పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉందని రమాదేవి కోరుతున్నారు.

**జిల్లా స్థాయిలో తేలుతుందా.. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తుందా?**

2022 ఎఫ్-లైన్ దరఖాస్తు నుంచి 2026 ప్రజావాణి వరకు జరిగిన మొత్తం వ్యవహారాన్ని ఒకేసారి పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని బాధితురాలు కోరుతున్నారు.పాత రికార్డుల్లో 258.. తాజా నక్షాలో 266/పార్ట్.. మధ్యలో జరిగిన మార్పులకు ఆధారాలేమిటి? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.జిల్లా స్థాయిలోనైనా సమస్యకు కారణాలతో కూడిన పరిష్కారం లభించకపోతే ఉన్నతస్థాయి రెవెన్యూ, సర్వే-భూ రికార్డుల అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రమాదేవి పేర్కొంటున్నారు.“నా భూమి ఎక్కడుందో మీ రికార్డులతో తేల్చండి.. నా హక్కు ఉంటే పట్టా ఇవ్వండి.. ఇంకెన్నేళ్లు కార్యాలయాల చుట్టూ తిరగాలి?” అని ఆమె ప్రశ్నిస్తున్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

## పాలమూరు బిఆర్ఎస్ నేతలతో కేటీఆర్



మహబూబ్‌నగర్ : హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులతో సమావేశం అయ్యారు. సమావేశం లో మాజీ మంత్రులు వి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి , సి లక్ష్మారెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి , చిట్టెం రామ్మోహన్ రెడ్డి , అంజయ్య యాదవ్ , పట్నం నరేందర్ రెడ్డి , జైపాల్ యాదవ్ , మాజీ ఎంపీలు మన్నే శ్రీనివాస రెడ్డి , రావుల చంద్ర శేఖర్ రెడ్డి , మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్యే విజయుడు , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , జాబూ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్, గద్వాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంత్ నాయుడు తో సమావేశమయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ అత్యంత కీలకమైన అంశమని కేటీఆర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించి పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్లను మోసం చేసిందన్న ఆగ్రహం వారిలో తీవ్రంగా ఉన్నదని కేటీఆర్ అన్నారు. చదువుకున్నవారు తమ సమస్యలతోపాటు తమ కుటుంబాలు, అన్నదాతలు, మహిళలు, యువత సహా రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలను గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ద్రోహం చేసిందన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదని అన్నారు. అయితే ఆ వ్యతిరేకత బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటుగా మారేలా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు సూచించారు. ఈసారి పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అభ్యర్థి ఎవరైనా ఎన్నిక పార్టీ గుర్తుపైనే జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కృష్ణజింకను వేటాడి.. మాంసంతో పట్టుబడ్డ 9 మంది

### షాద్‌నగర్‌లో పోలీస్, ఎస్‌వోటీ, అటవీశాఖ అధికారుల సంయుక్త ఆపరేషన్





షాద్‌నగర్: కృష్ణజింకను వేటాడి, దాని మాంసాన్ని ముక్కలుగా నరికి హైదరాబాద్‌కు తరలిస్తున్న తొమ్మిది మంది వ్యక్తులను షాద్‌నగర్ పోలీసులు, ఎస్‌వోటీ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి లైసెన్స్‌డ్ రైఫిల్, బుల్లెట్లు, సుమారు 13 కిలోల కృష్ణజింక మాంసం, రెండు వాహనాలు, సెల్‌ఫోన్లు, నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డీసీపీ శిరీష రాఘవేంద్ర కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 26న అర్ధరాత్రి హైదరాబాద్‌కు చెందిన తొమ్మిది మంది కార్లలో నారాయణపేట జిల్లా మరికల్ అటవీ ప్రాంతానికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం లైసెన్స్‌డ్ తుపాకీతో కృష్ణజింకను వేటాడి చంపిన అనంతరం, మాంసాన్ని ముక్కలుగా చేసి ప్యాక్ చేసుకుని హైదరాబాద్‌కు బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాయకల్ టోల్‌ప్లాజా సమీపంలో పోలీసులు తనిఖీలు చేపట్టగా నిందితులు పట్టుబడ్డారు. విచారణలో కృష్ణజింకను తామే వేటాడినట్లు వారు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు: 315 రైఫిల్, టెలిస్కోప్, సైలెన్సర్,19 బుల్లెట్లు,సుమారు 13 కిలోల కృష్ణజింక మాంసం,నల్లటి స్కార్పియో, సుజుకి ఎస్-క్రాస్ వాహనాలు,8 స్మార్ట్‌ఫోన్లు,రూ. 28,590 నగదు,2 టార్చ్‌లైట్లు,క్యానన్ కెమెరా నిందితులు ఎం.డి. హాజీ ఉద్దీన్, మీర్ ముక్తార్ అలీ, ఎం.డి. తాజుముల్, మీర్ రాజా అలీ ఖాన్, ఖుర్రం ఖాన్, సయ్యద్ సల్మాన్ అలీ, ఎం.డి. అఫ్రోజ్ ఖాన్, ఎం.డి. అబ్దుల్ అజీజ్, ఎం.డి. రియాజ్‌గా పోలీసులు గుర్తించారు. నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972లోని సెక్షన్లు 9, 39, 50, 51, 57, అలాగే ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 30 కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. వన్యప్రాణులను వేటాడటం, చంపడం, వాటి మాంసాన్ని అక్రమంగా తరలించడం లేదా విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని డీసీపీ శిరీష రాఘవేంద్ర హెచ్చరించారు. అక్రమ వేటకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వన్యప్రాణుల అక్రమ వేటకు సంబంధించిన సమాచారం తెలిస్తే 1800-425-5364, 040-23231440 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. మీడియా సమావేశంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం, ఎస్‌వోటీ పోలీసులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసులకు పదోన్నతులు





వనపర్తి : జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, చేతుల మీదుగా పదోన్నతులు కల్పించారు. ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట నాగరాజు ఎస్సైగా, అదేవిధంగా హెడ్ కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి గార్లు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఐపీఎస్, గారు పదోన్నతి పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. పదోన్నతులు పొందడం ఆనందదాయకమని, పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి, ప్రజలకు తగిన న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ వనపర్తి జిల్లా పోలీస్ శాఖకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి : మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపు

### -పాలమూరులో నిరసనలు




(సమయం ప్రతినిధి మహబూబ్నగర్ )షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా పాలస్తీనా, క్యూబా దేశాలపై అమెరికా సామ్రాజవాద యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలిపించింది సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ.

**అందులో భాగంగా ఈరోజు**

సిపిఐ ( ఎం-ఎల్ )మాస్లైన్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. పాలస్తీనా, క్యూబా ప్రజలసార్వభౌమత్వ పోరాటాలకు సంఘీభావంగా. సెప్టెంబర్ 28న భగత్ సింగ్ జయంతిని జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపు లో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో సంఘీభావం తెలిపారు.,ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంత)జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ "ఇంక్విలాబ్ జిందాబాద్!" అనే నినాదం. స్వేచ్ఛ. న్యాయం. విప్లవాత్మక సామాజిక మార్పు కావాలనే నినాదం. ప్రజలమధ్య సంఘీభావానికి శక్తివంతమైన సందేశాన్ని ఇస్తుంది. 2026 సెప్టెంబర్ 28న భగత్సింగ్ జయంతి సందర్భంగా, ఆయన రాజకీయ ఆలోచనల్లోని అంతర్జాతీయతను గుర్తు చేసుకోవడం ముఖ్యమైనదన్నారు. భగత్ సింగ్ పోరాటం కేవలం బ్రిటిష్ వలస పాలన నుంచి భారతదేశ విముక్తికే పరిమితం కాలేదు. అభివృద్ధి చెందుతున్న ఆయన సామ్యవాద దృక్పథం, భారతదేశ స్వాతంత్రాన్ని సామ్రాజ్యవాద దోపిడీ, ఒక వర్గంపై మరో వర్గ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగుతున్న విస్తృత పోరాటంతో అనుసంధానించింది. పాలస్తీనా ప్రజలపోరాటం, హక్కులు, స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికారం కోసం జరుగుతున్నది. క్యూబా తన సార్వభౌమత్వాన్నీ, స్వతంత్ర రాజకీయ మార్గాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న పోరాటం. ఈ రెండు పోరాటాలకు భారత ప్రజలు సంఘీభావం తెలపడం, మద్దతు నివ్వటం అవసరమైనది. భారత శ్రామిక ప్రజలు, పాలస్తీనా, క్యూబాలకు సంఘీభావం తెలపడం దాతృత్వ చర్య కాదు. ఇది మన స్వాతంత్ర్య పోరాటంతో లోతుగా అనుసంధానమైన ఒక సూత్రాన్ని పునరుద్ఘాటించడం: మన కోసం మనం కోరుకున్న స్వేచ్ఛను, ఇతర ప్రాంతాల్లో స్వేచ్ఛ. సార్వభౌమత్వం కోసం పోరాడు తున్న ప్రజలకూ మద్దతునివ్వాలి. భగత్సింగ్: అంతర్జాతీయ వాద దృక్పథంతో కూడిన జాతీయ వాదం భగత్సింగ్ కేవలం సంకుచిత అర్థంలో జాతీయవాది కాదు. ఆయన రాజకీయ ఆలోచన భారతదేశ విముక్తినీ, ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు గురైన ప్రజలపోరాటాలతో అనుసంధానించింది. భగత్సింగ్ రాజకీయ వారసత్వం మనకు ఒక విషయాన్ని గుర్తుచేస్తుంది: దేశభక్తి, అంతర్జా తీయ సంఘీభావం పరస్పర విరుద్ధమైనవి కావు. వలస ఆధిపత్యాన్ని భగత్సింగ్ సవాలు చేసినందు వల్ల భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మరింత విస్తృతమైన ప్రాధాన్యత లభించింది. నేడు ఆధిపత్యం, ఆక్రమణ, బలవంతం, బాహ్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రజలకు మనం చూపే సంఘీ భావం, ఆ అంతర్జాతీయవాద స్ఫూర్తిని సజీవంగా ఉంచుతుంది నేడు భారత దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కూడా అమెరికా సామ్రాజ్యవాద వత్తిడికి తలొగ్గి వాణిజ్య ఒప్పందం చేసుకుని మన వ్యవసాయ రంగానికి ఉరితాళ్ళు బిగిస్తున్నది. రష్యా ఆయిల్ కొనవద్దనే ఆంక్షలకు తలొగ్గడం ద్వారా మన ఆయిల్ ఖర్చు పెరిగి, ప్రజలపై భారం పెరిగింది. ఆదానీ మీద కేసు రద్దు కోసం తపించి, అమెరికా ఆంక్షలకు లొంగుతున్నది. అలానే ఇరాన్ మీద దురాక్ర మణను ఖండించలేదు. పాలస్తీనా నరమేధాన్ని ఖండించలేదు. అలానే దురహంకారి, ఉన్మాది ఇజ్రాయెల్ను పితృదేశమని కితాబు ఇచ్చి, దాన్ని మృత్యుహేళను సమర్థించినట్లయ్యింది.

**ఈ నేపథ్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే భగత్సింగ్ సందేశం - స్ఫూర్తి :** భారతదేశం నుంచి పాలస్తీనా, క్యూబా వరకు-స్వేచ్ఛ కోసం జరిగే పోరాటం మనందరి బాధిత అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి సి.వెంకటేష్,TUCI రాష్ట్ర సహాయ కార్యదర్శి పి అరుణ్ కుమార్,TUCI జిల్లా అధ్యక్షుడు జీచీ.దేవదానం,జిల్లా కార్యదర్శి సాంబశివుడు,బిడి సంగం జిల్లా అధ్యేక్షుడు కొండన్న,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొండారెడ్డిగ్రాణిశాఖ జిల్లా అధ్యక్షుడు మారుతి, రైతు సంఘం నాయకుడు కోళ్ల అంజన్న,TUCI నాయకులు బాలు, అడిమన్న,బుజ్జి,వెంకట స్వామి,PDSU నాయకులు సాగర్ పాల్గొన్నారు.






OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085